**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.26.01.2021.**

## <u>72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు</u>

72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ది.26.01.2021వ తేదీన విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి 72వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు పోలీస్ కమీషనర్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి గారు, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ ఎల్.అంకయ్య గారు, హెడ్‌క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి గారు, సి.సి.ఆర్.బి. ఏ.సి.పి. శ్రీ వెంకటేశ్వరరావు గారు, మరియు ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి., పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --